క్లుప్తంగా

నేడు జేసీఎస్ సమావేశం

దువ్వూరు : మండల కేంద్రంలోని సీవీవీ కల్యాణ మండపంలో మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమంపై ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో జేసీఎస్ సమావేశం ఏర్పాటు చేశామని ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి తెలిపారు. మండలంలోని సచివాలయాల కన్వీనర్లు, గృహ సారథులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వలంటీర్లు పాల్గొనాలని ఆయన కోరారు.

పంట నమోదుపై సామాజిక తనిఖీ

పోరుమామిళ్ల : ఖరీఫ్ పంట నమోదుపై ఈ నెల 19 వరకు సామాజిక తనిఖీ ఉంటుందని మండల వ్యవసాయాధికారి వరహరిరావు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాలు, గ్రామ సచివాలయాల్లో పంట నమోదు వివరాలు పరిశీలన కోసం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రైతులు, ప్రజాప్రతినిధులు జాబితాను పరిశీలించి తప్పులు, పొరపాట్లు ఉంటే రాతపూర్వక అర్జీ ఇవ్వాలన్నారు. ఆన్‌లైన్ పోర్టల్ 20వ తేదీన ముగుస్తుందన్నారు.

వాతావరణ ఆధారిత సేవలు ఉపయోగకరం

అట్లూరు : వాతావరణ ఆధారిత సేవలతో రైతులకు ఎంతో ఉపయోగకరమని ఊటుకూరు కృషి విజ్ఞాన కేంద్రం ద్యాన శాస్త్రవేత్త డాక్టరు ఎస్.మానస పేర్కొన్నారు. బద్వేలు పట్టణంలోని శ్రీశక్తి భవనంలో సోమవారం వాటర్‌షెడ్ రైతుల ప్రయోజనార్థం కృషి విజ్ఞాన కేంద్రం ఊటుకూరు, జిల్లా నీయాజమాన్య సంస్థ సంయుక్తంగా ఏర్పాటు చేసిన నాలుగు రోజుల శిక్షణ తరగతులలో సోమవారం రైతులను ఉద్దేశించి ఆమె మాట్లాడారు జామా, మామిడి ,దానిమ్మ పండ్ల తోటల సాగు వాటి యాజమాన్య పద్ధతులపై రైతులకు వివరించారు. వాతావరణ విభాగపు శాస్త్రవేత్త టి.స్వామిచైతన్య, బద్వేలు వాటర్‌షెడ్ ప్రాజెక్టు అధికారి బి, వేణుగోపాల్‌రెడ్డి, ఊటుకూరు కృషి విజ్ఞానశాస్త్రవేత్త డాక్టరు మహేస్‌బాబు, వాటర్‌షెడ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నివాళి

దువ్వూరు : ఎర్రబల్లె గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ భూసా నారాయణరెడ్డి కుమారుడు ఉపేంద్రారెడ్డి సోమవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి వారి ఇంటికి వెళ్లి ఉపేంద్రారెడ్డి మృతదేహానికి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి, ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, సచివాలయాల కన్వీనర్ శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రతిభతో పేదరికాన్ని జయించవచ్చు



శివశంకర్‌రెడ్డిని సన్మానిస్తున్న ఒంటేరు

ప్రొద్దుటూరు కల్చరల్ : అకుంఠిత దీక్ష, ప్రతిభతో పేదరికాన్ని జయించవచ్చని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఉపాధ్యాయ సేవా కేంద్రంలో సోమవారం ఫ్లిప్ కార్ట్‌లో రూ.1.44 కోట్ల ప్యాకేజీతో ఉద్యోగానికి ఎంపికైన పట్టణానికి చెందిన ఐఐటీ ముంబయి ఇంజినీరింగ్ విద్యార్థి శివశంకర్‌రెడ్డిని సన్మానించారు. డాక్టర్ వరుణ్‌కుమార్ రెడ్డి, రచయిత జింకా సుబ్రహ్మణ్యం, జనార్దన్ రెడ్డి, విశ్రాంత అధ్యాపకుడు కోటా ఓబుళరెడ్డి, అధ్యాపకులు కూరపాటి శ్రీనివాసులరెడ్డి, నాగేంద్రరెడ్డి, ఎస్‌ఎల్‌టీఏ నాయకుడు గంగాధర్, మధు, బాబా, ప్రసాద్, ఉపాధ్యాయులు రిజ్వాన్, రమణయ్య, హరికథా భాగవతార్ యడవల్లి రమణయ్య పాల్గొన్నారు.

జగన్మాతా.. నమోస్తుతే..



బద్వేలు అర్బన్ : భద్రకాళి సమేత వీరభద్రస్వామి అలంకారంలో స్వామివారు



ప్రొద్దుటూరు కల్చరల్ : చెన్నకేశవస్వామి ఆలయంలో ధాన్యలక్ష్మీదేవిగా అమ్మవారు



బద్వేలు అర్బన్ : శ్రీరాజరాజేశ్వరిదేవి అలంకారంలో దర్శనమిస్తున్న అమ్మవారు

'కరుణించు తల్లీ.. జగన్మాతా..
మా ఇలవేల్పు నీవేనమ్మా..
మా ఇడుములు నీవే తీర్చాలమ్మా'..
అంటూ భక్తులు మనసారా ప్రార్థించారు. దేవీశరన్నవరాత్రులలో రెండో రోజైన సోమవారం అమ్మవారి ఆలయాలు భక్తుల సందడితో కళకళలాడాయి. ప్రొద్దుటూరు క్లస్టర్‌లోని ప్రొద్దుటూరు, బద్వేలు, మైదుకూరు నియోజకవర్గాల్లో వేడుకలు వైభవంగా జరిగాయి. ఒక్కో ఆలయంలో ఒక్కో రూపంలో జగజ్జనని దర్శనమిచ్చి, భక్తులను ఆశీర్వదించారు.

– నెట్‌వర్క్, సాక్షి



ఖాజీపేట: రుద్రాక్షల అలంకరణలో వాసవీ మాత

వెండి కిరీటం బహూకరణ

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక మేదరవీధిలోని శ్రీరామలింగ చౌడేశ్వరిదేవి ఆలయంలో అమ్మవారికి రూ.1.25 లక్షల విలువైన 1.35 కిలోల వెండితో తయారు చేసిన కిరీటం, వడ్డానం సోమవారం బహూకరించారు. దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వుట్టి నాగశయనం, ఆయన సతీమణి శారద ఆలయ కమిటీ అధ్యక్షుడు పోసా కృష్ణవాసులు, ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.





ప్రొద్దుటూరు కల్చరల్ : రతనాల వెంకటేశ్వరస్వామి ఆలయంలో..




మైదుకూరు : గాయత్రీదేవి అలంకారంలో వాసవీ మాత



బ్రహ్మంగారిమఠం : శ్రీఈశ్వరీదేవి మఠంలో బాలత్రిపురసుందరిదేవిగా..



కలసపాడు : గాయత్రిదేవి అలంకారంలో అమ్మవారు



పోరుమామిళ్ల: శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో..



పోరుమామిళ్ల: అమ్మవారిశాలలో గాయత్రీదేవి అలంకారం



దువ్వూరు : అమ్మవారిశాలలో అన్నపూర్ణాదేవి అలంకారం



ప్రొద్దుటూరు కల్చరల్ : శివాలయంలో అన్నపూర్ణాదేవి



బ్రహ్మంగారిమఠం : పెద్దమఠంలో ధ్వజస్తంభానికి పూజ

బాల్య వివాహాల రహిత దేశంగా మార్చాలి

మైదుకూరు : బాల్య వివాహాల రహిత భారతదేశంగా మార్చడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు అన్నారు. సోమవారం సాయంత్రం మైదుకూరులో బాల్య వివాహాల నిర్మూలనపై వారు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద నుంచి ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్లు మాట్లాడుతూ బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు.

చాపాడు : మండల కేంద్రమైన చాపాడులో బాల్య వివాహాల నిర్మూలనపై సోమవారం ర్యాలీ నిర్వహించారు. బాల్య వివాహాల కలిగే అనార్థాలపై ప్రజలకు వివరిస్తూ డ్వాక్రా కార్యాలయ, గ్రామ సచివాలయ, ఐసీడీఎస్ శాఖల ఆధ్వర్యంలో చాపాడులోని వీధుల వెంట నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం డ్వాక్రా కార్యాలయం వద్ద బాల్య వివాహాల నిర్మూలనపై మహిళలచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఏపీఎం వెంకటరమణ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుబ్బరత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలతో అనర్థాలు

ప్రొద్దుటూరు కల్చరల్ : మండలంలోని కొత్తపల్లె గ్రామ పంచాయతీ సచివాలయం–1లో సిబ్బందితో సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి బాల్య వివాహాల రహిత సమాజం కోసం సోమవారం ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల ఎన్నో అనర్థాలు కలుగుతాయన్నారు. కార్యక్రమంలో స్వయం సహాయక సంఘం సభ్యులు సత్యవతి, ఎల్‌సీ శ్రీనివాసులు, బీఓఏ పర్వీన్, మహిళా పోలీస్ కృష్ణవేణి, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ సింధు పాల్గొన్నారు.



మైదుకూరు: ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

గోపవరం : మండల వ్యాప్తంగా అన్ని సచివాలయాల పరిధిలో బాల్యవివాహాలను అరికట్టాలని సోమవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. బాల్యవివాహాలను ప్రోత్సహించినా, వివాహాలు చేసిన తల్లిదండ్రులు, ఇందుకు సహకరించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అలాగే గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. బాల్యవివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం చర్యలు ఉంటాయని హెచ్చరించారు. బాల్యవివాహ రహిత ఆంధ్రప్రదేశ్, బాల్యవివాహ రహిత భారత్ తయారు చేయడం అందరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు.

ప్రొద్దుటూరులో అలజడి కోసం కుట్ర

ప్రొద్దుటూరు : ప్రశాంతంగా ఉన్న ప్రొద్దుటూరులో అలజడి సృష్టించేందుకు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి కుట్ర పన్నారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, రాజుపాళెం మండల పార్టీ అధ్యక్షుడు గుద్దేటి రాజారాంరెడ్డి అన్నారు. స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం వారు విలేకరులతో మాట్లాడారు. జూద రహిత ప్రొద్దుటూరుగా మార్చేందుకు ఎమ్మెల్యేతోపాటు నాయకులందరం కలిసి ఎస్పీని కలిశామన్నారు. ఈ విషయాన్ని జీర్ణించుకోలేని ప్రవీణ్ ఎమ్మెల్యేపై, ఆయన కుటుంబంపై వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారన్నారు. అవినీతి ఆరోపణలకు సంబంధించి ఎమ్మెల్యే స్వయంగా విశాఖపట్నంలోని సీబీఐ కార్యాలయానికి వెళ్లి వినతి పత్రం సమర్పించినా ప్రవీణ్ విమర్శలు చేస్తున్నారన్నారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ రాజుపాళెం మండల అధ్యక్షుడు గుద్దేటి రాజారాంరెడ్డి, మాజీ కౌన్సిలర్ శౌరి సుభాష్‌రెడ్డి, ఆర్‌పీసీఏ మెంబర్ కాకర్ల నాగేశ్వరరెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కేంద్ర ప్రభుత్వ వైఖరితో సీమకు నష్టం

ప్రొద్దుటూరు : కేంద్ర ప్రభుత్వం కృష్ణా జలాలను పునః పంపిణీ చేయాలని బ్రిజేష్‌కుమార్ కమిటీని ఆదేశించడం వల్ల రాష్ట్రంతోపాటు రాయలసీమకు అన్యాయం జరిగే అవకాశం ఉందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బి.రామయ్య తెలిపారు. సోమవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో రాష్ట్ర సదస్సు పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమకు సరైన నీటి కేటాయింపులు కేటాయించాలని, నీటి వాటా సక్రమంగా అందించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 18న కడప వైఎస్సార్ ఆడిటోరియంలో సీపీఐ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహిస్తున్నామన్నారు.

అభివృద్ధి పనులు ప్రస్తుత ప్రభుత్వంలో మంజూరైనవే

బద్వేలు అర్బన్ : ప్రస్తుతం బద్వేలు, పోరుమామిళ్ల మార్కెట్‌యార్డులలో జరుగుతున్న అభివృద్ధి పనులు ప్రస్తుత ప్రభుత్వంలో మంజూరైనవేనని మార్కెట్‌యార్డు సెక్రటరీ నాగిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓ దినపత్రికలో 'నత్తనడకన మార్కెట్‌యార్డు పనులు' అని వచ్చిన కథనానికి ఆయన వివరణ ఇచ్చారు. గత ప్రభుత్వంలో పనులు మంజూరైనప్పటికీ వాటిని సకాలంలో మొదలు పెట్టకపోవడంతో ఆ పనులను రద్దు చేయడం జరిగిందన్నారు. తిరిగి ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి బద్వేలు, పోరుమామిళ్ల మార్కెట్‌యార్డులలో అభివృద్ధి పనుల కోసం రూ.6.92 కోట్లు మంజూరు చేసి టెండర్లు పిలిచారని, విష్ణుశ్రీరామ్ కంపెనీ ద్వారా పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఇప్పటి వరకు పనులకు సంబంధించి రూ.1.97 కోట్లు చెల్లించడం జరిగిందని, మరో రూ.3.43 కోట్లు సీఎఫ్‌ఎంఎస్‌లో అప్‌లోడ్ చేయడం జరిగిందని, అవి కూడా త్వరలోనే వస్తాయని తెలిపారు.

విశిష్ట రకం విత్తన సాగుతో దిగుబడి

ఖాజీపేట : వేరుశనగ పంట సాగులో విశిష్ట రకం సాగుచేయడం వల్ల పంట అధిక దిగుబడి లభిస్తుందని కేవీకే ఊటుకూరు శాస్త్రవేత్త శిల్పకళ అన్నారు. తుడుమలదిన్నె గ్రామంలో జాతీయ ఆహార భద్రతా మిషన్ కార్యక్రమంలో భాగంగా తుడుమలదిన్నె గ్రామంలో విత్తన రకంపై రైతులకు అవగాహన కార్యక్రమం జరిగింది.

సచివాలయ వ్యవస్థతో గ్రామాభివృద్ధి

చాపాడు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకువచ్చిన గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా రాష్ట్రంలోని ప్రతి గ్రామం అన్ని విధాల అభివృద్ధి చెందుతోందని మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పెద్దగురువళూరులో గ్రామ సచివాలయానికి అనుబంధంగా నిర్మించిన వైఎస్సార్ రైతు భరోసా కేంద్రం, విలేజ్ క్లినిక్ భవనాలను సోమవారం సింగిల్ విండో చైర్మన్ వేమారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో సీఎం వైఎస్ జగన్ సచివాలయ వ్యవస్థ తీసుకువచ్చారన్నారు. విలేజ్ క్లినిక్ ద్వారా గ్రామాల్లోనే అన్ని రకాలైన వైద్య సేవలు అందుతున్నాయని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త నాగిరెడ్డి, ఎంపీపీ లక్షుమయ్య, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ మదీనా దస్తగిరి, సర్పంచ్ రాజేష్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రామోహన్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీధర్‌నాయుడు, తహసీల్దారు యామిని, వైద్యాధికారి రాజేష్‌కుమార్, పీఆర్ ఏఈ ఈశ్వరయ్య, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసులరెడ్డి, ధనేష్, వైఎస్సార్‌సీపీ నాయకులు ఓబుళరెడ్డి, నాగిరెడ్డి, సీపీ సుబ్బారెడ్డి, బొలెరో బాషా, వెంకట్‌రెడ్డి, రమణయ్య, జయసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పెద్దగురువళూరులో విలేజ్ క్లినిక్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

ప్రభుత్వం చేసిన మంచిని ప్రజలకు చెప్పండి

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేసిన మంచిని ప్రజలకు చెప్పాలని.. ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలో వివరించాలని మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక వైఎస్ కల్యాణ మండపంలో సోమవారం సాయంత్రం సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లకు సోమవారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ చెప్పిన మేనిఫెస్టో చెప్పిన హామీలు ఎన్ని నెరవేర్చారో ప్రజల వివరించాలన్నారు.

రజకులు చైతన్యవంతులు కావాలి

మైదుకూరు : రజకులు చైతన్యవంతులు కావాలని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అన్నారు. సోమవారం బద్వేలు రోడ్డులోని గంగమ్మ దేవాలయం సమీపంలో దోబీ ఘాట్ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో రజకులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పన్నీటి కాశయ్య మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో రజకులందరూ వైఎస్సార్‌సీపీకి మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. మైదుకూరులో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి నిధులు రూ.4.85 లక్షలతో దోబీ ఘాట్‌ను మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యేకు రజకులు తరఫున ధన్యవాదాలు తెలిపారు. అనంతరం రజక సంఘం నాయకులు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, శెట్టిపల్లె నాగిరెడ్డిలను ఘనంగా సత్కరించారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

పోరుమామిళ్ల : ఏపీటీఎఫ్ జోనల్ కార్యాలయంలో సోమవారం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన అబ్దుల్‌సత్తార్, లక్ష్మీదేవి, గురుప్రసాద్‌లకు సన్మానం చేశారు. ఇటీవల ఆకేపాటి ఫౌండేషన్ ద్వారా వారు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందారు. వారికి ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఆ సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్యామ్‌సుందర్‌రెడ్డి సన్మానించారు. మాట్లాడుతూ 12 వ పీఆర్సీ అమలు చేయడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే 2023 జులై నుంచి మధ్యంతర భృతి ప్రకటించాలన్నారు. ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్స్ శ్రీనివాసరెడ్డి, సురేంద్రనాథ్‌రెడ్డి, జిల్లా, మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

హాఫ్ మారథాన్ రిజిస్ట్రేషన్ చివరి తేదీ 25

ప్రొద్దుటూరు కల్చరల్ : జాతీయ ఐక్యతా దినోత్సవం సందర్భంగా నిర్వహించనున్న ప్రొద్దుటూరు హాఫ్ మారథాన్–2023లో పాల్గొనే వారికి రిజిస్ట్రేషన్ చివరి తేదీని ఈ నెల 25 వరకు పొడిగించినట్లు ఐఆర్‌ఎస్ అధికారి ఉండేల రామనాథరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఐరన్ మ్యాన్ రన్ ఫర్ యూనిటీని ఈ నెల 29న ఆదివారం ఉదయం 6 గంటలకు సర్దార్ వల్లభాయ్‌పటేల్ జయంతి సందర్భంగా నిర్వహిస్తున్నామన్నారు. వివరాలకు సేవాంష్ ట్రస్ట్ కోశాధికారి వద్ది మురళి 9177739100, 8019880995 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

ప్రజల ఆరోగ్యం.. ప్రభుత్వ ధ్యేయం

రాజుపాళెం : ప్రజల ఆరోగ్య సంరక్షణే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పర్లపాడు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొని, వైద్యుల వద్దకు వెళ్లి ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు. అక్కడే ఉన్న రోగులతో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం మంచిదేనా అని అడిగారు. పేదలకు ఇలాంటి వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగ పడుతాయని వారు తెలిపారు. అంతకుముందు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన వైఎస్సార్ సంపూర్ణ పోషణ కార్యక్రమంలో వివిధ రకాల ఆహార పదార్థాలను ఎమ్మెల్యే పరిశీలించారు. అలాగే ఎమ్మెల్యే రాచమల్లు వైఎస్సార్‌సీపీ నాయకుడు జగదీశ్వర రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు ప్రవల్లిక ఇంటికి వెళ్లి కాసేపు మాట్లాడారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు మధుసూదన్‌రెడ్డి, పరిమళ దంపతులు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, ఆర్‌సీపీఏ మెంబర్ కాకర్ల నాగేశ్వరరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ రాజారాం రెడ్డి, సచివాలయాల కన్వీనర్ శేఖర్‌రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ రాఘవేంద్ర కుమార్, తహసీల్దార్ ఇందిరారాణి, ఎంపీడీఓ వెంకటరెడ్డి, ఐసీడీఎస్ సీడీపీఓ అరుణకుమారి, సూపర్‌వైజర్ లక్ష్మీదేవి, ఆయా గ్రామాల్లోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలకు రక్ష.. జగనన్న ఆరోగ్య సురక్ష

చాపాడు : గ్రామ సచివాలయాల పరిధిలో ప్రభుత్వం నిర్వహిస్తోన్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజలందరికీ ఉపయోపడుతోందని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పెద్దగురువళూరులో సోమవారం నిర్వహించిన సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. ఐదు విభాగాల్లో అందుతున్న వైద్య సేవల గురించి ఎమ్మెల్యే వైద్యులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్షుమయ్య, సర్పంచ్ రాజేష్‌రెడ్డి, వైద్యాధికారులు రాజేష్‌కుమార్, ఓబులేసు, కావ్య మాధురి, ఎంపీహెచ్‌ఈఓ రాఘవయ్య, ఎఫ్‌పీసీ పర్యవేక్షకులు భాస్కర్, రమేష్, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు. గత కొన్నేళ్లుగా ఉన్న ఆశ కార్యకర్తల సమస్యలు పరిష్కరించి వేతనాలు పెంచాలని సోమవారం ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ఆశ కార్యకర్తలు వినతి పత్రం అందజేశారు. స్పందించిన టీడీపీ హయాంలో రూ.3వేలు ఉన్న జీతాన్ని సీఎం వైఎస్ జగన్ ఒక్కసారి రూ.10వేలు చేశారని, ప్రతి నెలా ఠంచన్‌గా ఇస్తున్నారన్నారు. న్యాయపరమైన సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు.



చాపాడు : పెద్దగురువళూరులో వైద్య శిబిరాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

అందరి ఆరోగ్య క్షేమమే సీఎం వైఎస్ జగన్ లక్ష్యం

మైదుకూరు : రాష్ట్రంలో ప్రజలందరూ ఆరోగ్యంగా, క్షేమంగా ఉండాలన్నదే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని విశ్వనాథపురంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించారు. శిబిరంలో రోగుల నమోదు, రక్త పరీక్షలు, వైద్య చికిత్సలు, మందుల పంపిణీ విభాగాలను ఎమ్మెల్యే పరిశీలించారు. వైద్య పరీక్షల విభాగాల్లో రోగులతో మాట్లాడి వారి ఆరోగ్యం గురించి ఎమ్మెల్యే వాకబు చేశారు. శిబిరంలో నిపుణులైన వైద్యులు ఉన్నారని, వైద్య పరీక్షలు చేయించుకుని చికిత్సలు పొందాలని సూచించారు. కార్యక్రమంలో శెట్టిపల్లె నాగిరెడ్డి, మండల ప్రత్యేక అధికారి, ఏడీఏ కృష్ణమూర్తి, తహసీల్దార్ అనురాధ, ఎంపీడీఓ ఏపీ రమణారెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఓబుళమ్మ, వైఎస్సార్‌సీపీ సచివాలయాల కన్వీనర్ బండి నాగేంద్రప్రసాద్, మండల వైస్ ఎంపీపీ ఊటుకూరు రఘురామిరెడ్డి, పార్టీ సీనియర్ నాయకుడు ఏపీ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వైద్యాధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి

ప్రజారోగ్య పరిరక్షణే సీఎం జగన్ లక్ష్యం

ఖాజీపేట : సంక్షేమ పథకాలతో పాటు ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా సీయం జగన్ కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అన్నారు. ఖాజీపేట మండలం కొత్తపేట గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే రఘురామిరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. వచ్చిన రోగులకు ఎలాంటి వైద్యం అందుతోందన్న విషయం రోగులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి, ఎంపీపీ అబూబకర్ సిద్దిక్, జెడ్పీ కో–ఆప్షన్ సభ్యుడు అచ్చుకట్లు కరీముల్లా, జిల్లా వక్ఫ్ బోర్డు అధ్యక్షుడు మదీనా బాషా తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాచమల్లు

జగనన్న ఆరోగ్య సురక్షతో ఇంటింటికి వైద్యం

కాశినాయన : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో ఇంటింటికి వైద్యసేవలు అందుతున్నాయని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని వరికుంట్ల గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండటమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి లక్ష్యమన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సత్యనారాయణరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు విశ్వనాథరెడ్డిలు మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజల కోసం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. వైద్యాధికారి డాక్టర్ ప్రశాంతి, ఎంపీడీఓ మైథిలి, తహసీల్దారు రామచంద్రుడు, ఈఓపీఆర్‌డీ ముజఫర్‌రహీమ్, మార్కెట్‌యార్డు మాజీ వైస్‌చైర్మన్ రమణారెడ్డి, సర్పంచ్ రామయ్య, నాయకులు ఓబుల్‌రెడ్డి, దుగ్గిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.